## ప్రాజెక్టు పని - 1

# మన చుట్టూ ఉన్న పదార్థం

**తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ప్రాజెక్టు పనిగా ఇవ్వదగిన కొన్ని అంశాలు దిగువ తెలియజేయబడినాయి. వీటిలో ఏ ఒక్కటైనా విద్యార్థులు చేయవచ్చును. వారి నివేదిక కనీసం రెండు ఎ4 పేజీలో ఉండేలా వ్రాయమని చెప్పాలి.**

1. ఘన, ద్రవ, వాయు స్థితులు కాకుండా పదార్థాలు వేరే స్థితులలో ఉంటాయా? వాటి వివరాలను సేకరించండి.
2. L.P.G. అనగా నేమి? L.P.G. ని గ్యాస్ సిలిండర్ లలో ఏ విధంగా నింపుతారు? L.P.G. గ్యాస్ సిలిండర్ లకు కాలపరిమితి ( expiry date ) ఉంటుందా? nagamurthy.weebly.com

   ఈ వివరాలను సేకరించి ఒక నివేదికను తయారు చేయండి.
3. ఘన , ద్రవ లేదా వాయు ఇంధనాలతో నడిచే వివిధ వాహనాల ఛాయా చిత్రాలను సేకరించండి.
4. ప్రపంచంలో ఘన స్థితిలో గల కార్బన్ డై ఆక్సైడ్ నిల్వలు అధికంగా ఎక్కడ ఉన్నాయి? వివరాలు సేకరించండి.
5. నిత్య జీవితంలో ఇగురుట లేదా భాష్పీభవనం మనకు ఉపయోగపడే సందర్భాలను కనీసం పదింటిని జాబితా రూపంలో తెలియజేయండి.
6. ఒక మట్టి పాత్ర లేదా గిన్నెలో మట్టిని పోయాలి. తగినంత నీటిని పోయాలి. గిన్నెను ఒక రోజంతా డీప్ ఫ్రిజ్ నందు ఉంచాలి. ఏమి జరుగుతుంది? ఎందుకు? కారణాలను విశ్లేషిస్తూ ఒక నివేదికను రూపొందించండి.
7. ఘన, ద్రవ మరియు వాయు పదార్థాలలో అణువుల నిర్మాణమును సూచించేలా ఒక నమూనాను తయారు చేయండి.

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com